e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673


PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 09-04-2026 సంపుటి : 1 సంచిక :293 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

# 31 సంస్థలు.. రూ.39,436 కోట్లు

## ఎస్ఐపీబీ సమావేశంలో పెట్టుబడులకు ఆమోదం

- పునరుత్పాదక విద్యుత్ పూర్తిగా వినియోగించాలి
- ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్‌మిషన్ లైన్లు
- వ్యవసాయ, ఆక్వా వ్యర్థాలతో ఉప ఉత్పత్తులు సృష్టించాలి
- ఎలక్ట్రానిక్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి : సీఎం చంద్రబాబు



అమరావతి: రాష్ట్రంలో ఉత్పత్తయ్యే సౌరవిద్యుత్‌ను పూర్తిగా వినియోగించుకోవడంపై దృష్టి సారించాలని సీఎం చంద్రబాబు అధికారులకు నిర్దేశించారు. రాయలసీమ జిల్లాల్లో భారీ ఎత్తున పునరుత్పాదక ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. సచివాలయంలో మంగళవారం రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) 16వ సమావేశం నిర్వహించారు. ఇందులో 31 సంస్థలకు సంబంధించి రూ.39,436.84 కోట్ల పెట్టుబడులను ఆమోదించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడారు. 'పునరుత్పాదక రంగంలో పెట్టుబడుల ఆకర్షణకు అవకాశం ఉంది. వాటి నుంచి వచ్చే విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్‌మిషన్ లైన్లు ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం రాజస్థాన్‌లో సౌర విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నా పూర్తి స్థాయిలో వినియోగించుకోలేకపోతున్నారు.

# గ్యాస్ వినియోగదారులకు ఊరట

## దేశంలో వంటగ్యాస్ సరఫరాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన



వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్యాస్ పంపిణీ సజావుగా సాగుతోందని స్పష్టం చేసింది. పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారుల సమాచారం ప్రకారం.. ప్రస్తుతం గ్యాస్ బుకింగ్ ప్రక్రియలో భారీ మార్పులు వచ్చాయి. సుమారు 96 శాతం బుకింగ్‌లు ఆన్‌లైన్ ద్వారానే జరుగుతుండటంతో పారదర్శకత పెరిగింది. వినియోగదారుల భద్రత , సరైన డెలివరీ కోసం వన్ టైమ్ పాస్‌వర్డ్ విధానాన్ని ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తోంది.వాణిజ్య రంగంలో కూడా ఎల్పీజీ వాడకం పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ముఖ్యంగా 5 కిలోల చిన్న సిలిండర్లకు సామాన్యుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. కేవలం ఒక్క రోజులోనే లక్షకు పైగా చిన్న సిలిండర్లు అమ్ముడవుతున్నాయంటే వీటి అవసరం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

# రూటు మార్చి.. భారత్‌కు ఇరాన్ చమురు



# నాదర్‌గుల్ భూముల్లో వాటా రానందుకే హరీశ్‌రావు దుష్ప్రచారం

- సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు.
- భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు.
- "హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారు.



# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై తీర్పు వాయిదా

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది.



# ఆదిలాబాద్‌లో అతిపెద్ద ఎయిర్‌పోర్టు నిర్మాణం: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

- దేశవ్యాప్తంగా ఎయిర్‌పోర్టులపై వస్తోన్న అన్ని డిమాండ్లను పరిశీలిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.
- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డితో కలిసి రామ్మోహన్ నాయుడు సమావేశమయ్యారు.
- అనంతరం కిషన్‌రెడ్డితో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.
- ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం 450 ఎకరాలు ఇవ్వాల్సి ఉంటుంది.



"మామునూరు ఎయిర్‌పోర్టుకు మరో 3 నెలల్లో శంకుస్థాపన చేయాలని భావిస్తున్నాం. ఆదిలాబాద్, కొత్తగూడెం ఎయిర్‌పోర్టు ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తున్నాం. ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు అంశంపై ఇవాళ కూడా కీలక చర్చ జరిగింది. ఆదిలాబాద్‌లో అతిపెద్ద ఎయిర్‌పోర్టు నిర్మించాలని కేంద్రం భావిస్తోంది. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు 300 ఎకరాల భూమి కూడా ఉంది. సివిల్ ఏవియేషన్‌తో కలిసి జాయింట్ వెంచర్‌కు సిద్ధంగా ఉన్నామని రక్షణ శాఖ చెప్పింది.

## విమర్శలపై స్పందించడంలో ప్రజాస్వామ్య పంథాను అనుసరించాలి: పవన్



అమరావతి: రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు ఉంటాయని.. వాటిపై స్పందించడంలో ప్రజాస్వామ్య పంథాను అనుసరించాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు.

## అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం.. డీపీఆర్ సిద్ధం



## అబద్ధాలతో అధికార పార్టీ.. నిద్రమత్తులో బీఆర్ఎస్ పార్టీ



తెలంగాణ చరిత్రను మార్చే, భవిష్యత్తును తీర్చిదిద్దే పార్టీ ఈ నెల 25వ తేదీన వస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. ఆవిర్భావం రోజు అద్భుతమైన ఎజెండా ప్రకటిస్తామని చెప్పారు.

# శ్రీకాళహస్తిలో బైక్ ర్యాలీ - యువ నాయకులలో ఉత్సాహభరిత స్పందన

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 8, గాయత్రి వార్తలు:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ కేంద్ర పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదం తెలిపిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తిలో సంబరాలు అట్టహాసంగా కొనసాగాయి. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఉమ్మడి కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో యువత, పార్టీ శ్రేణులు పాల్గొని ఆనందోత్సాహాలతో నినాదాలు చేశారు. అమరావతిని రాజధానిగా చట్టబద్ధం చేయడం రాష్ట్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా భావిస్తూ నాయకులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

తమ ఆనందాన్ని పంచుకున్న యువ నాయకులు

ఈ సందర్భంగా యువ టిడిపి నాయకుడు కుట్టుముళ్ల చంద్ర మాట్లాడుతూ, అమరావతి రైతుల దీర్ఘకాల పోరాటానికి ఇది గొప్ప విజయమని పేర్కొన్నారు. రైతుల త్యాగాలు ఫలించాయని, ఈ నిర్ణయం రాష్ట్రానికి మంచి భవిష్యత్తును అందిస్తుందని అన్నారు. ఒకే రాజధాని విధానం ద్వారా పరిపాలన సులభతరం అవుతుందని, పెట్టుబడులు పెరిగి యువతకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని ఆయన తెలిపారు. అమరావతి అభివృద్ధి ద్వారా ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఈ నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి మరియు దీనికోసం కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సర్పంచుల సేవలకు ఘన సత్కారం బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అభినందన సభ





శ్రీకాళహస్తి, ఏప్రిల్ 04, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : మునిరత్నం

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండల సర్పంచుల పదవీకాలం ముగిసిన సందర్భంగా, వారిని గౌరవిస్తూ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో "సర్పంచుల అభినందన సభ"ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగగా, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్లలో గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో సర్పంచులు కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. పార్టీలకు అతీతంగా ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేసిన వారి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి వారు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. అదే విధంగా, సర్పంచులు కూడా తమకు ఈ అవకాశం కల్పించి, నిరంతరం మార్గదర్శకత్వం అందించిన మధుసూదన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను గజమాలతో సత్కరించి, పుష్పాభిషేకం నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఏర్పేడు మండల ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ అభినందన సభ సర్పంచుల సేవలను గుర్తిస్తూ, గ్రామీణ అభివృద్ధిలో వారి పాత్రను మరింత స్పష్టంగా చాటిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# రూ. 2 కోట్ల హవాలా నగదు సీజ్

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



విజయవాడలోని గుణదల ప్రాంతంలో భారీస్థాయిలో హవాలా నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా నుంచి విజయవాడకు అక్రమంగా తరలిస్తున్న రూ. 2 కోట్లకు పైగా నగదును బుధవారం తనిఖీల్లో పట్టుకున్నారు. అనుమానాస్పదంగా వెళ్తున్న కారును ఆపి సోదా చేయగా ఈ అక్రమ డబ్బు వెలుగుచూసింది. ఈ ఘటనకు సంబంధించి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. నగదును ఐటి శాఖాధికారులకు అప్పగించారు. ఇంకా పూర్తి వివరాలు సమాచారం తెలియాల్సి ఉంది.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ విజయవంతం

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్





బీజేపి కార్యకర్తలకు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ శిక్షణ నిమిత్తం ఏప్రిల్ నెల 7, 8 తేదీలలో ప్రశిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. బీ జే పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాదవ్ ఆదేశాల మేరకు ఆపార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ సూచనలతో మంగళవారం,బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. మంగళవారం ఏఎంసి వైస్ చైర్మన్ కొండేపాటి. రామకృష్ణ, గిరిజన ఎస్ టి మోర్చా నాయకురాలు వంకా. కాంచన మాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం గొప్పతనం అందులో బీజేపీ పార్టీ పాత్ర గురించి కార్యకర్తలకు వివరించడం జరిగింది. గిరిజన మోర్చా నాయకు రాలు వంకా. కాంచనమాల మాట్లాడుతూ నేటి రాజకీయాలలో సోషల్ మీడియా పనితీరు గురించి వివరించారు. అదేవిదంగా ఏ ఎం సి చైర్మన్ కొండేపాటి. రామకృష్ణ మాట్లాడుతూ మోది లాంటి నాయకత్వం లో పని చెయ్యటం అంటే దేశానికి సేవ చెయ్యటం అని ప్రతీ కార్య కర్త బీజేపీ పార్టీ సిద్ధాంతాలుఅనుసరిస్తూ పని చెయ్యాలి అని, పలు అంశాలపై దిశ నిర్దేశం చేశారు. అదేవిదంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో బీ జే పి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీర వరపు. నివాస్ మాట్లాడుతూ బీ జే పి ప్రభుత్వం ముందు ప్రజల కోసం మాత్రమే పని చేస్తుందని, అంటూ దేశం ముందు తరువాత ఏదైనా అని భారత దేశంలో ఉన్న అన్ని సామజిక వర్గాలు చిట్ట చివర ఉన్న వ్యక్తి వరకూ కేంద్ర పథకాలు అందాలి అనే ఆశయం తోనే పని చేస్తుంది అని, ప్రతీ కార్య కర్త కష్ట పడి పని చేస్తే మన బీజేపీ పార్టీ లో ఏ పదవైనా వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతీ ఒక్కరకు అందిస్తున్న వివిధ రకాల పథకాలు వాటి ప్రయోజనాల గురించి కార్యకర్తలకు వివరించారు. ఎస్ ఐ ఆర్ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ చిటికెన. రమేష్ ఎస్ ఐ ఆర్ గురించి కార్యకర్తలకు పూర్తి అవగాహన కల్పించారు. ఏలూరు జిల్లా బీ జే పి యువమోర్చా కార్యదర్శి సురేష్ పార్టీ యొక్క చరిత్ర,విశిష్టత గురించి కార్యకర్తలకు వివరించారు. కార్యకర్తల విధివిధానాలు బిజెపి కార్యకర్త అంటే ఏమిటో తెలియజేశారు. వేలేరుపాడు మండలం నుండి బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు ఒలేటి. బాలకృష్ణ, మండల ప్రధాన కార్య దర్శి సారె. బాబ్జి,కార్య కర్తలు పాల్గొన్నారు. జిల్లా ధార్మిక సెల్ కో కన్వీనర్ వాడపల్లి. లక్ష్మణాచార్యులు, పార్టీ కుక్కునూరు మండల అధ్యక్షులు కేవీఎన్. దొర, మండల సీనియర్ నాయకులు తూము. వెంకన్న, గుత్తా లక్ష్మణరావు, బిక్కసాని. బుచ్చయ్య చౌదరి, పొక్కుల. నాగేశ్వరరావు, దుద్దుకూరి. కృష్ణార్జున రావు, బొల్లు. రాము, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బిట్ట. అప్పారావు, మండల కార్యదర్శులు వేముల. శేషగిరి యాదవ్, చెరువు కట్ల సతీష్ కుమార్, బాల మణికంఠ, యువ నాయకులు బొల్లు. చైతన్య, తంగేళ్లపల్లి. నాగేశ్వరరావు, మాదా బత్తుల మణికంఠ పాల్గొన్నారు.

# ఆర్ అండ్ ఆర్ కాలనీలకు భూసేకరణను త్వరితగతిన పూర్తిచేయాలి

**- జిల్లాలో వివిధ ప్రోజెక్టుల భూసేకరణకు పీసా కమిటీ ఆమోదం తీసుకోవాలి**

**- జిల్లాలో వివిధ ప్రోజెక్టుల భూసేకరణలపై అధికారులు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వీడియో కాన్ఫరెన్స్**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ కాలనీలకు భూసేకరణను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి బుధవారం సాయంత్రం పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ పునరావాస కార్యక్రమాలు, జాతీయ రహదారుల నిర్మాణానికి, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు, చింతలపూడి ఎత్తిపోతల పథకం, సెల్ ఫోన్ నెట్వర్క్ టవర్ల ఏర్పాటు, తదితర కార్యక్రమాలకు భూ సేకరణ పై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు నిర్మించే కాలనీలకు సంబంధించి భూసేకరణ పనులను వెంటనే పూర్తిచేసి, కాలనీ నిర్మాణ ఏజెన్సీలకు అప్పగించాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి మిగిలి ఉన్న భూసేకరణ పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భూసేకరణ చేయవలసిన భూవిస్తీర్ణం వివరాలతో నివేదిక వెంటనే సమర్పించాలని, భూసేకరణ పనులు వెంటనే చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ పనులను కూడా వేగవంతం చేయాలని, దెందులూరు నియోజకవరంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు సెరికల్చర్ కు సంబందించిన భూమి సేకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అదేవిధంగా నూజివీడు నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు నకు భూసేకరణకు భూమిని వెంటనే గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ భాస్కర్, పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీవో లు కిషోర్, రమణ, , కలెక్టరేట్ భూసేకరణ విభాగ అధికారి పోతురాజు, పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జెడ్ఎం బాబ్జి, జిల్లా భూసేకరణ అధికారులు, జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రజాధర్బార్ చక్కనివేదిక

**- ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో పరిశీలించి అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలి**

**- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



చాట్రాయి మండలం బూరుగుగూడెం గ్రామంలో బుధవారం మండల స్థాయి ప్రజాధర్బార్ ను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సంబంధిత అధికారులతో కలసి నిర్వహించారు. ప్రజలు నుండి అర్జీలను స్వీకరించి, సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అధికారులకు ఫోన్లో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రజాధర్బార్ లో వచ్చిన అర్జీలు సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రజాపాలనలో ప్రజలు భాగస్వామ్యం చాలా అవసరం అని, ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలు తెలుసుకోవడం ద్వారా వారికి సంతృప్తికరమైన పరిష్కారం జరుగుతుందని అన్నారు. అధికారులు అంతా సహకరించాలని, ఎప్పటి కప్పుడు సమస్యలను పరిష్కరిస్తే అర్జీలు సంఖ్య తగ్గుతుందని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు క్రమం తప్పకుండా ప్రజాధర్బార్ లు నిర్వహించడం ద్వారా రికార్డు స్థాయిలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల ప్రముఖులు, కూటమి నాయకులు, ఎక్కువ సంఖ్యలో అర్జీదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ పాదయాత్ర



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

2024 జులైలో వచ్చిన వరదలతో తెగిపోయిన పెదవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 17న పాదయాత్ర నిర్వహిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. మండలంలోని ఇప్పలగుంపు గ్రామంలో పిట్ట ప్రసాద్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దవాగు తెగి రెండు సంవత్సరాల కావస్తున్న ప్రభుత్వం మరమ్మత్తుల విషయంలో పట్టించుకోకుండా రైతులను నట్టేట ముంచిందన్నారు. సుమారు 20 వేల ఎకరాల ఆయకట్టుగా ఉన్న ప్రాజెక్టు బాగోగులు ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. విలీన మండలాలైన వేలేరుపాడు,కుక్కునూరులోని వేల మంది రైతులు వ్యవసాయ కూలీలకు ఆ ప్రాజెక్ట్ ఎంతో అవసరమైందన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో రెండు పంటలు పండే భూములు సైతం వర్షాధారంగా మారాయన్నారు. ఈ ప్రాంత ప్రజలు ప్రాజెక్టు తెగిపోవడం వలన పడుతున్న ఇబ్బందులను పదేపదే రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్న పట్టనట్లుగా వ్యవహరించడం సరైన చర్య కాదన్నారు. అలాగే ఈ ప్రాంతంలో అనేక ఏళ్లుగా గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా, గ్యాస్ కొరత వలన ప్రజల్లో పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే రోజుల్లో పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టాలని దశ దశలుగా సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈనెల 17న నిర్వహించే పాదయాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య జాతీయ కార్యదర్శి వర్గ సభ్యురాలు అక్కినేని వనజ, తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా, జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, సీనియర్ నాయకులు సన్నేపల్లి సాయిబాబు, మండల కార్యదర్శి బాడిశ రాము, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొప్పుల నాగరాజు, అయిత సురేష్, పిట్ట వీరయ్య, రమాదేవి స్థానిక నాయకులు మడివి కామయ్య, బంధం అర్జున్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# స్ఫూర్తిదాయకమైన సేవలు ప్రశంసనీయం

**- ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కితాబు**
**- మాజీ ఎంపీ మాగంటి బాబు, ఆర్టీసీ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడుతో కలిసి హెల్మెట్ల పంపిణీ**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

తాము అభిమానించే హీరోల సందేశాత్మక చిత్రాలతో వారి ఫ్యాన్స్ గా మారే యువత అదే స్ఫూర్తితో సమాజానికి సందేశం ఇచ్చేలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మాజీ ఎంపీ మాగంటి బాబు, ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు. ఏలూరు పాత బస్టాండ్ సెంటర్లో బుధవారం ప్రముఖ సినీ హీరో అల్లు అర్జున్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి స్ఫూర్తినిచ్చేలా ద్విచక్ర వాహనదారులకు 100 హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మాజీ ఎంపీ మాగంటి బాబు, ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అల్లు అర్జున్ ఏలూరు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన వంద హెల్మెట్లను వారు ద్విచక్ర వాహనదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని హితవు పలికారు. ఇటీవల జరుగుతున్న ఎన్నో రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఎంతోమంది మృతి చెందుతున్నారని, ఈ సంఘటనలు ఆయా కుటుంబాలకు గర్భశోకం మిగులుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాము అభిమానించే హీరోల సందేశాత్మక చిత్రాలను చూసి స్ఫూర్తి పొందే అభిమానులు సమాజానికి సందేశమిస్తూ ఇటువంటి ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. మాజీ ఎంపీ మాగంటి బాబు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సమాజానికి మంచి సందేశాలు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో డ్రగ్స్ కల్చర్ పెరిగిపోయిందని, మన రాష్ట్రంలో ఇది లేకపోయినప్పటికీ హైదరాబాద్ వెళ్లే యువత వాటికి బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి వాటిపై యువత స్పందించి సమాజానికి స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందిస్తే మంచి జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ రహదారి భద్రతతో జీవితాలకు రక్షణ కలుగుతుందని, మరీ ముఖ్యంగా హెల్మెట్ ధరిస్తే ప్రాణాలకు రక్షణగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం, ఏఎంసి మాజీ చైర్మన్ పూజారి నిరంజన్, అల్లు అర్జున్ ఏలూరు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పవన్, వైస్ ప్రెసిడెంట్ అఖిల్, సెక్రటరీ మణికంఠ, జనరల్ సెక్రెటరీ యోగి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ సురేష్, ఏలూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్ బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండిగో విమానంలో సాంకేతిక లోపం

**- ఒక్కసారిగా రన్‌వేపై నిలిచిపోయిన విమానం.**




గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

విశాఖ నుంచి తిరుపతి వెళ్తున్న ఇండిగో విమానంలో బుధవారం సాంకేతిక లోపం ఏర్పడటంతో ఒక్కసారిగా రన్ వే పై విమానం నిలిచిపోయింది. దీంతో ఎయిర్‌పోర్టులో ఉన్న ప్రయాణికు పలు ఇబ్బందులు పడ్డారు. ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేశారు. కొంత సమయం తర్వాత విమానంలోని లోపాలను టెక్నికల్ టీమ్ సవరించింది. అయినప్పటికీ ప్రయాణికుల భద్రతా చర్యలను దృష్టిలో ఉంచుకుని ఎట్టకేలకు విమానం టేక్ ఆఫ్ అయింది.

# ప్రతీ వర్షపు చుక్కని ఒడిసి పట్టాలి

**- నీటి వనరులన్నీ నిండుజలాలతో కళకళలాడాలి**
**- భీమడోలు మండలంలో 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో చెరువులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

జిల్లాలో కురిసిన ప్రతీ వర్షపు చుక్కని ఒడిసిపట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం అమలులో భాగంగా భీమడోలు మండలం పొలసానిపల్లి గ్రామంలోని ఎర్ర చెరువును బుధవారం ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో నీటి సంరక్షణ పనులు చేపట్టి, భూగర్భజల మట్టాలను పెంచడం, ప్రతీ వర్షపు చుక్కని ఒడిసి పట్టి, నీటి వనరులన్నీ నిండుజలాలతో కళకళలాడేలా చేయడమే 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జిల్లాలో గ్రామ, మండలాల వారీగా ఉన్న చెరువులు, కాలువలు, ఫీడర్ చానెల్స్ లను గుర్తించి వాటికి నీటి ప్రవాహం, నీటి నిల్వ సామర్థ్యాన్ని గుర్తించి నీటి ప్రవాహానికి తూడు, గుర్రపుడెక్క వంటిని అడ్డంకులు తొలగించడానికి, చెరువులలో నీటి నిల్వ సామర్ధ్యాన్ని పెంచేందుకు పూడికతీత, పునర్నిర్మాణం, ఆక్రమణల తొలగింపు తదితర పనులపై వెంటనే ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. పనుల గుర్తింపులో సాగునీటి వినియోగదారు సంఘాల ఛైర్మెన్ లు సభ్యుల సూచనలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రతిపాదనలు అందిన వెంటనే పరిపాలనా ఆమోదం మంజూరు చేయడం జరుగుతుందని, వెంటనే పనులు ప్రారంభించి నిర్ణీత సమయంలోగా పూర్తిచేయాలని



కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉద్యానవన పంటల రైతులు తమ క్షేత్రంలో తప్పనిసరిగా ఫామ్ పాండ్స్ ఏర్పాటుచేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ఇరిగేషన్ శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ దేవప్రకాష్, తహసీల్దార్ రమాదేవి, రెవిన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తుమ్మల వ్యాపార సముదాయాలకు భూమిపూజ

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

తెలంగాణ మంత్రి తుమ్మల తనయుడి వ్యాపార ప్రారంభ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

విశాఖ – హైదరాబాద్ జాతీయ రహదారిపై ఖమ్మం జిల్లా తల్లంపాడు గ్రామం వద్ద తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు తుమ్మల యుగంధర్ చే నూతనంగా ప్రారంభించనున్న 365 ఫుడ్ కోర్టు అనే వ్యాపార సముదాయాల భూమిపూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులకు తుమ్మల యుగంధర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని నిర్వాహకులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ సహా పలువురు సినీ రాజకీయ ప్రముఖులు సైతం పాల్గొన్నారు.

# నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న ఆక్రమణలు తొలగించాలి

**- 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నీటి సంరక్షణ చర్యలు పూర్తిచేయాలి**
**- ఉంగుటూరు మండలంలో 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో భాగంగా కాలువలు, చెరువులను పరిశీలించి అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**




గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

జిల్లాలో కాల్వలు, చెరువుల నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న ఆక్రమణలు తొలగించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉంగుటూరు నియోజకవర్గంలోని నాచుగుంట గ్రామంలో పట్టెమ్మ చెరువును, పలు కాలువలు, చెరువులను స్థానిక ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఉంగుటూరు ఎంపిడిఓ కార్యాలయంలో 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం అమలుపై ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు తో కలిసి అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రామాలలో సాగు, త్రాగునీటికి ఎటువంటి ఎద్దడి లేకుండా గ్రామాలలోని నీటి వనరులను పూర్తిస్థాయిలో నింపడం, శివారు ప్రాంతాలకు పూర్తి స్థాయిలో సాగు, త్రాగునీరు అందించడం 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. గ్రామంలోని నీటి వనరులు ఎన్ని ఉన్నాయి , వాటిని పూర్తి నీటి నిల్వ సామర్థ్యంతో నీటిని నింపేందుకు తీసుకోవలసిన చర్యలపై గ్రామాల వారీగా నివేదిక అందించాలని, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపుడెక్క, తూడు తొలగింపు, పూడికతీత, ఆక్రమణల తొలగింపు, చెరువు, కాలవల గట్లు పటిష్టం, తదితర పనులకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం అమలుపై ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రతిపాదనలు రూపొందించడం, పరిపాలన మంజూరు, పనులు పూర్తి, తదితర పనులు 100 రోజులలోగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆదేశాల మేరకు ఉంగుటూరు నియోజకవర్గంలో నీటి సంరక్షణ పనులకు సంబంధించి 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో ప్రతిపాదనలు రూపొందించి సమర్పించడం జరుగుతుందన్నారు. వాటికి పరిపాలనాపరమైన అనుమతులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభించి నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇరిగేషన్ శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ దేవప్రకాష్, తహసీల్దార్ పూర్ణ ప్రసాద్, ఎంపిడిఓ జి. మనోజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో సొంతిల్లు లేనివారికి ప్రభుత్వం భారీ శుభవార్త

**- కొత్త ఇళ్లపై సీఎం చంద్రబాబు కీలక అప్డేట్.**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబునాయుడు భారీ శుభవార్త అందించారు.
రాష్ట్రంలో సొంతిల్లు లేనివారికి ఊరట కలిగించే వార్త తెలిపారు.
కొత్త ఇళ్ల నిర్మాణంపై తాజాగా కీలక ప్రకటన చేశారు.
ఆర్టీజీఎస్ అభివృద్ధి చెందిన అవేర్ 2.0 మొబైల్ యాప్‌ను చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం వివిధ శాఖల పనితీరుపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో పేదలకు ఇళ్ల నిర్మాణంపై కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో మరో 5 లక్షల ఇళ్లను నిర్మించాలని, వీటిని పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టిడ్కో ఇళ్లకు అదనంగా ఈ 5 లక్షల ఇళ్లను కలిపి నిర్మాణం చేపట్టాలని, వీలైనంత త్వరగా వీటిని లబ్దిదారులకు అందించేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 2 లక్షల మంది ఇళ్ల స్థలాలు కావాల్సిందిగా కోరారని, వీరికి అందించేలా ప్రణాళికలు రచించాలని కోరారు.

# శ్రీకాళహస్తి గోశాలను తనిఖీ చేసిన ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 08, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : మునిరత్నం

శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి చెందిన గోశాలను ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, బోర్డు సభ్యుడు కొప్పెర్ల నాగరాజు కలిసి సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోశాలలో గోవులకు అందిస్తున్న ఆహారం, ఆరోగ్య పరిరక్షణ, సంరక్షణ విధానాలను వారు పరిశీలించారు. గోవుల పట్ల ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, వాటికి అవసరమైన ఆహారం, వైద్య సదుపాయాలు సమృద్ధిగా అందించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. గోవుల ఆరోగ్య పరిరక్షణలో ఏవైనా లోటుపాట్లు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చైర్మన్ సాయి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, ఏఈఓ లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గోశాల నిర్వహణపై ఆలయ అధికారులు మరింత శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా సూచనలు చేయడం జరిగింది.



**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.